క్లుప్తంగా

నీటి వసతి ఏర్పాటు



అమరచింత: మిషన్ భగీరథ సిబ్బంది సామూహికంగా హైదరాబాద్‌లో నిర్వహించే ధర్నాకు వెళ్లడంతో పాఠశాలల్లో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా తాగునీటి వసతి కల్పించినట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఖాజా తెలిపారు. పట్టణంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన తయారీతో పాటు విద్యార్థులకు నీటి సౌకర్యం కోసం మున్సిపాలిటీకి చెందిన ట్యాంకర్ ద్వారా మంగళవారం తాగునీరు సరఫరా చేశారు. పాఠశాలలో పారిశుద్ధ్య పనులతో పాటు ఆవరణం చెత్తచెదారం లేకుండా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులచే శుభ్రం చేయిస్తున్నామని తెలిపారు.

పౌల్ట్రీఫాం దుర్వాసనపై ఆర్ఎస్ ప్రవీణ్‌కు వినతి

పెబ్బేరు: మండలంలోని కంచిరావుపల్లి శివారులో ఉన్న స్నేహ పౌల్ట్రీఫాం నుంచి వస్తున్న దుర్వాసనపై మంగళవారం వనపర్తిలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్నేహ కంపెనీ యాజమాన్యం గ్రామ శివారులో పౌల్ట్రీఫాం నిర్మించడం ద్వారా దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యపై జిల్లా ప్రజాప్రతినిధులకు, అధికారులకు వినతుల ఇచ్చినా.. ఎవరు పట్టించుకోవడం లేదని వాపోయారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సానుకులంగా స్పందించి మీ సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీచ్చారు. కార్యక్రమంలో యాదగిరి, సాయిప్రసాద్, రాంచందర్ పాల్గొన్నారు.

ఈద్గా వద్ద పారిశుద్ధ్య పనులు




అమరచింత: బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ఈద్గా వద్ద పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకున్నామని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఖాజా తెలిపారు. స్థానిక మసీద్ కమిటీ సభ్యులు ఇచ్చిన వినతి మేరకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఈద్గా ఆవరణంలో వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈద్గా ఆవరణంలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించే పనులు మంగళవారం చేపట్టినట్లు తెలిపారు. అదే విధంగా పండుగ రోజు షామియానాలు, తాగునీటి వసతిని ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.

ఆర్థికసాయం అందజేత

వనపర్తి: మండలంలోని కడుకుంట్లకు చెందిన పారిజాత(35) కొంతకాలంగా డయాలసిస్ సమస్యతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు పురుషోత్తంరెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. పార్టీ సీనియర్ నాయకుడు జె. వెంకటయ్య భార్య మృతి చెందినట్లు తెలుసుకున్న మంత్రి నిరంజన్‌రెడ్డి సూచన మేరకు సాయం అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో శివన్న, సుధాకర్, రాంచందర్, దామోదర్‌రెడ్డి, చంద్రయ్య తదితరులు ఉన్నారు.

మొక్కలను సంరక్షించాలి



పెబ్బేరు: ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షణకు కృషి చేయాలని ఎస్ఐ జగదీష్ అన్నారు. మంగళవారం గ్రీస్ డే పురస్కరించుకొని పట్టణ కేంద్రంలోని పోలీస్ క్వార్టర్ ఆవరణలో సోమవారం కంచిరావుపల్లిలో పేకాట ఆడుతూ పట్టుబడిన వారిచే మొక్కలు నాటించారు.

రూ.లక్ష పంట రుణమాఫీ వెంటనే చేయాలి



వనపర్తి: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ. లక్ష రైతు రుణమాఫీ వెంటనే అమలు చేయాలని జిల్లా రైతు సంఘం కార్యదర్శి పరమేశ్వరాచారి డిమాండ్ చేశారు. మంగళవారం వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులతో ఆయన మాట్లాడారు. వానాకాలం సీజన్ ప్రారంభమైనందున రైతులు బ్యాంకుల వద్దకు పెట్టుబడి కోసం అప్పులు తీసుకునేందుకు వెళ్తున్నారని, ప్రభుత్వం ప్రకటించిన విధంగా రుణమాఫీ చేయకపోవటంతో అప్పులు రెన్యూవల్స్ చేసినా.. చేతికి డబ్బులు రావటం లేదన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, నరసింహ, వెంకటయ్య, రాములు, మధు, బాలస్వామి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యం

పెబ్బేరు రూరల్: కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీరంగాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పరిసరాల పరిశుభ్రత, హరితహారం, ఓటర్ నమోదు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక మండలి ద్వారా ఆటపాటలతో ప్రజలను చైతన్య పరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో ఇంటి పరిసరాల్లో పాత టైర్లు, కొబ్బరిబొండాలు లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నిల్వ నీటిలో దోమలు వృద్ధి చెందిన అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రెండు రోజులకోసారి అయినా ఇంటిలోని నీటిని పారబోసి కొత్త నీటిని పట్టుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బోనాసి రాజు, శ్రీనివాసులు, కృష్ణయ్య, దప్పు నరసింహ, శివలింగం, సువర్ణ, శ్రీదేవి, రాధ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ ఇంకుడు గుంత..

గ్రామంలో ప్రతి ఇంటికి ఇంకుడు గుంతను ఏర్పాటు చేయాలని మండల ప్రత్యేక అధికారి నుసిత అధికారులకు సూచించారు. ఆమె మంగళవారం శ్రీరంగాపురం మండలంలోని కంభాళాపురంలో ఇంకుడు గుంతల ఏర్పాటుపై అవగాహన కల్పించారు. అనంతరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఏజెన్సీ మహిళలకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ రాజు, హెచ్ఎం కురుమయ్య, కార్యదర్శులు పాల్గొన్నారు.



శ్రీరంగాపురంలో సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న కళాజాతా



కంభాళాపురంలో ఇంకుడు గుంతను పరిశీలిస్తున్న స్పెషల్ ఆఫీసర్

నోటిఫికేషన్ ద్వారా నియామకాలు చేపట్టండి

అమరచింత: మున్సిపాలిటీలో నోటిఫికేషన్ ద్వార కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందించారు. ఈమేరకు ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ పట్టణంలో ఎంతో మంది నిరుద్యోగులు ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు లేక మానసికంగా కుంగిపోతున్నారన్నారు. మున్సిపాలిటీలో ఔట్‌సోర్సింగ్ పోస్టులలో సైతం తమ లాంటి నిరుద్యోగులకు అవకాశం కల్పించకుండా కేవలం అర్హత లేని వారికి గుట్టుగా ఉద్యోగాలను భర్తీ చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. అదే విధంగా ఎంపీడీఓ కార్యాలయంలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పోస్టుల భర్తీలో విద్యార్హతలను గుర్తించాలని, నోటిఫికేషన్ వేయాలని ఎంపీడీఓ జ్యోతికి వినతి పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో రామచందర్, కృష్ణమూర్తి, రమేష్, రఘు, శేఖర్, సురేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న నిరుద్యోగులు

కాంగ్రెస్ నాయకులకు సన్మానం



నూతన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న సతీష్

పెబ్బేరు: పట్టణ కేంద్రంలో నూతనంగా ఎన్నిక కాంగ్రెస్ కమిటీ సభ్యులను మంగళవారం అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్‌యాదవ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి రాజకీయాలపై పార్టీలతో అఖిలపక్ష ఐక్యవేదికతో చర్చించి సమస్యలపై నిరంతరం పోరాటం చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. అలాగే రాహుల్ గాంధీ సమక్షంలో నూతనంగా పార్టీలోకి వచ్చే నాయకులకు, కార్యకర్తలకు సాధారణంగా ఆహ్వానిస్తున్నామన్నారు. అనంతరం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా సాయిగౌడ్, పట్టణ అధ్యక్షులు వెంకట్రాములును శాలువలతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అక్కి సుశీల, సురేందర్‌గౌడ్, రామన్‌గౌడ్, శ్రీనివాసులు, నాగరాజు, రాములు, సతీష్‌కుమార్, హనుమంత్‌రెడ్డి, వెంకటేష్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ పాలనను సాగనంపుదాం

ఆత్మకూర్: రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలనకు వీడ్కోలు చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని బీజేపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ అశ్విన్‌కుమార్, నియోజకవర్గ కో కన్వీనర్ రేచింతల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు తమ్మలి విజయ్ అన్నారు. మంగళవారం పట్టణంలో బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ఈనెల 29వ తేదీన సాయంత్రం 4 గంటలకు పట్టణంలోని బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో బీజేపీ భారీ బహిరంగసభ ఉంటుందన్నారు. సభకు రాష్ట్ర అధ్యక్షుడితో పాటు జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి తదితరులు హజరవుతున్నారని వివరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నాగేందర్‌రెడ్డి, ఆనంద్, కొండాపురం రాము, తమ్మలి వెంకటేష్, రఘు, శేషు, భీంరెడ్డి, బాలకృష్ణ, సమద్ తదితరులు ఉన్నారు.



ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

సృజనాత్మకతను వెలికి తీసేందుకు క్విజ్ పోటీలు



సోళీపురంలో బహుమతి అందుకుంటున్న మామిడిమాడ పాఠశాల విద్యార్థులు

కొత్తకోట: ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులకు ఆర్థిక అక్ష్యరాస్యత ఎంతో అవసరమని కొత్తకోట యూనియన్ బ్యాంక్ మేనేజర్ స్రవంతి అన్నారు. రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా సౌజన్యంతో మంగళవారం పట్టణ కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆర్థిక అక్ష్యరాస్యతపై అవగాహన కల్పించి, అనంతరం పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ.. సమాజంలో అన్నింటి కన్నా విద్యారంగానికే అధిక ప్రాధాన్యం ఉందని, చదువుపై ఎవరూ నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. అనంతరం పరీక్షలో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన తబస్సుమ్ సుల్తానా, నందినికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణయ్య, ఆర్థిక అక్ష్యరాస్యత శిక్షకురాలు శశికళ, ప్రధానోపాధ్యారాలు మంజులత, ఉపాధ్యాయురాలు మునీంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులకు నిర్వహించిన మండల స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మంగళవారం నగదు బహుమతులను ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడారు. ప్రథమ స్థానంలో కేతేపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ.5వేలు, ద్వితీయ స్థానంలో పాన్‌గల్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ.4వేలు, తృతీయ స్థానంలో బుసిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ.3వేలు నగదు, దీంతో పాటు పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి రూ.250 నగదును, ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం మద్దిలేటి, శ్రీరామ్, చిట్యాల యూనియన్ బ్యాంక్ మేనేజర్ ప్రాణేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల: విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని వెలికితీసేందుకు క్విజ్ పోటీలు ఎంతగానో ఉపయోగపడుతాయని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు మేనేజర్ రవీందర్ బాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయ ఆవరణలో ఉమ్మడి వీపనగండ్ల, చిన్నంబావి మండలాల్లోని విద్యార్థులకు రిజర్వ్ బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అనే అంశంపై ఆల్ ఇండియా క్విజ్ పోటీలను నిర్వహించారు. పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన వీపనగండ్ల విద్యార్థికి రూ.5 వేలు, ద్వితీయ స్థానం పొందిన తూంకుంట పాఠశాలకు రూ.4వేలు, తృతీయ స్థానంలో నిలిచిన జెడ్పీహెచ్ఎస్, పెద్దమారుకు రూ.3 వేలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా మానిటరింగ్ అధికారి మహానంది, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు బీచుపల్లి, రాజు, కురుమూర్తి, సీఆర్పీలు వెంకటేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



కొత్తకోటలో..

ఖిల్లాఘనపురం: మండలంలోని సోళీపురం ఉన్నత పాఠశాల వద్ద ఆర్‌బీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో మండలంలోని మామిడిమాడ ఉన్నత పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. ఈ క్విజ్ పోటీల్లో ఖిల్లాఘనపురం, పెద్దమందడి మండలాలకు చెందిన పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. మామిడిమాడ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పూజిత, ఉదయ్‌కిరణ్ ప్రథమ బహుమతి గెలిచారని హెచ్ఎం వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. వీరికి ఎంఈఓ ఉషారాణి చేతుల మీదుగా ప్రశంసా పత్రంతో పాటుగా రూ.5 వేల నగదును అందజేశారు.

ఉపాధ్యాయుల గైర్హాజరుపై గ్రామస్తుల ఆగ్రహం

వీపనగండ్ల: మండలంలోని గోవర్ధనగిరి ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పాఠశాలకు తరుచూ గైర్హాజరవుతుండడంతో గ్రామస్తులు బుధవారం పాఠశాల వద్దకు వెళ్లి ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠశాలకు వచ్చి విద్యార్థులకు విద్యను బోధించాల్సి ఉండగా ఒకరిద్దరు ఉపాధ్యాయులు తరుచూ ప్రధాన ఉపాధ్యాయుడి అనుమతి తీసుకోకుండా పాఠశాలకు రావడం లేదని గ్రామస్తులు సురేష్‌రెడ్డి, పెంటయ్య, కుమ్మరి వెంకటస్వామి, దర్గేశ్ ప్రధానోపాధ్యాయుడు ఆంజనేయులును నిలదీశారు. పాఠశాలకు గైర్హాజరవుతున్న విషయాన్ని ఎన్నోమార్లు ప్రధానోపాధ్యాయుడి దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదని అసహనం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు తమ పాఠశాలను సందర్శించి పూర్తి స్థాయిలో విచారణ జరిపి నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయమై ప్రధానోపాధ్యాయుడిని వివరణ కోరగా గైర్హాజరైన ఉపాధ్యాయులకు ఒకటి రెండు సార్లు నచ్చచెప్పినా వారి పని తీరు మార్చుకోవడం లేదన్నారు.



గోవర్ధనగిరిలో ప్రధానోపాధ్యాయుడితో మాట్లాడుతున్న గ్రామస్తులు

ప్రతిఒక్కరికీ ఆధ్యాత్మిక చింతన అవసరం



ప్రచారం చేస్తున్న ప్రబోధ సేవాసమితి సభ్యులు

పాన్‌గల్: మండలంలోని రాయినిపల్లిలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురుపౌర్ణమిని పురస్కరించుకొని ప్రచార రథం ద్వారా మంగళవారం త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రబోధ సేవాసమితి జిల్లా అధ్యక్షుడు వెంకట్రాములు మాట్లాడుతూ త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం, సాంద్ర సింధు వేదాన్ని వివరించారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అను మూడు ఆత్మల గూర్చి తెలిజేశారు. మధ్యాత్మ ఆరాధనతో ధర్మముల స్థాపన జరుగుతుందని త్రైత సిద్ధాంతం బోధిస్తుందని తెలిపారు. ఆషాడ మాసంలో చంద్రుడు గుండ్రంగా పెద్దగా ఉండటం వలన గురు పౌర్ణమిగా నిర్ణయించి సాక్షాత్తు శ్రీకృష్ణుడిని జగద్గురువుగా భావించి గురు పూజ చేయాలన్నారు. కార్యక్రమంలో సేవాసమితి కమిటీ సభ్యులు బాలయ్య, బద్రి, సురేష్, రవి, నాగరాజు, శివమ్మ, పద్మ, ఆదిలక్ష్మి లలిత, చింటూ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి

వనపర్తి టౌన్: స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఎన్‌సీసీని కళాశాల ప్రిన్సిపాల్ తీసివేయాలని కుట్ర పన్నుతున్నారని ఏబీవీపీ నగర కార్యదర్శి బాలకృష్ణ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఎన్‌సీసీని తీసివేయకుండా చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్‌కు వినతిపత్రం అందజేశారు. ఎన్‌సీసీని కళాశాల నుంచి తీసివేస్తే విద్యార్థులు ఇబ్బందులు పడుతారని తెలిపారు. కార్యక్రమంలో చింటు, శివ, కేధర్‌నాథ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఫ్లయింగ్ ఆఫీసర్‌కు సన్మానం

వనపర్తి టౌన్: ఇటీవల ఇండియన్ ఏయిర్ ఫోర్స్ అధికారిగా నియమితులైన నిఖిల్ సాయిని మంగళవారం మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్ శాలువా, బొకేతో ఘనంగా సన్మానించారు. నిఖిల్ సాయి వనపర్తి పట్టణానికి తీసుకొచ్చిన పేరును విధి నిర్వహణలోనూ తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సదుర్ల రమేష్, నాగన్న యాదవ్, నక్క రాములు, స్టార్ రహీం, దానేలు, తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి రూ.2.5కోట్ల నిధులు మంజూరు

ఖిల్లాఘనపురం: మండలంలోని గట్టుకాడిపల్లి లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్లే రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం రూ.2.5 కోట్ల నిధులు మంజూరు చేసిందని ఎంపీపీ కృష్ణానాయక్, జెడ్పీటీసీ సభ్యుడు సామ్యానాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య, రైతు సమితి కో ఆర్డినేటర్ వెంకటేశ్వర్‌రావు, జిల్లా మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు బాలీశ్వర్‌రెడ్డి, డైరెక్టర్ గొడుగు సత్యం, జిల్లా కార్మిక సంఘం అధ్యక్షుడు విక్రం, గట్టుకాడిపల్లి సర్పంచ్ దేవేందర్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి స్వామి వారి ఉత్సవాలకు ప్రతి ఏడాది పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారని చెప్పారు. రోడ్డు సౌకర్యం లేకపోవడంతో చాలా మంది భక్తులు స్వామివారి మూలవిరాట్ వద్ద వెళ్లకుండానే వెనక్కి వెళ్లిపోతున్నారని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని రోడ్డు ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించారని చెప్పారు.



మాట్లాడుతున్న ఎంపీపీ తదితరులు

స్నేహితురాలికి మిత్రబృందం చేయూత



పాన్‌గల్: తమతో పాటు పదో తరగతి వరకు చదువుకున్న స్నేహితురాలికి ఆర్థిక చేయూత అందించి మిత్రబృందం మానవత్వం చాటుకున్నారు. మండల కేంద్రానికి సునీత భర్త ఏడాది క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు. ఆమెకు ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. వారి ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడంతో 1997–98 పదో తరగతి మిత్రబృందం మంగళవారం ఆమె ఇంటికి వెళ్లి కుమార్తె పేరుమీద రూ.56 వేల బ్యాంకు డిపాజిట్, రూ.3 వేల నగదును అందజేశారు.

బహుమతుల ప్రదానం



ఆత్మకూర్: పట్టణంలోని ఐదో వార్డులో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు మంగళవారం ముగిశాయి. ఈసందర్భంగా చైర్‌పర్సన్ గాయత్రి, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, ఐదో వార్డు కౌన్సిలర్ పోషన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవియాదవ్ మొదటి బహుమతి సాధించిన విజేతలకు రూ.15వేలు నగదు, షీల్డు, రెండో బహుమతి విజేతలకు రూ.10వేలు నగదు, షీల్డులను అందజేశారు.

ఆర్టీసీలోనే సురక్షిత ప్రయాణం



ఆత్మకూర్: ఆర్టీసీ బస్సుల్లోనే సురక్షిత ప్రయాణం సాధ్యమని, ప్రయాణికుల కోసం ఆర్టీసీ ఎన్నో రకాల సౌకర్యాలను సమకూర్చుతుందని ఆర్టీసీ విలేజ్ బస్సు అధికారులు మల్లేష్, శ్యాంసుందర్ అన్నారు. మంగళవారం మండలంలోని పిన్నంచర్లలో సర్పంచ్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత బస్సు పాసులను అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మాసూం, మచ్చేందర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

నేడు పురపాలికలో రుద్రహోమం, వాస్తుపూజ

వనపర్తి టౌన్: స్థానిక పురపాలిక కార్యాలయం సొంత భవనంలో నేడు వాస్తు పూజ, రుద్ర హోమం చేపట్టనున్నట్లు మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్ తెలిపారు. రెండు రోజుల కిందట తీసుకున్న నిర్ణయం మేరకు కమిషనర్ విక్రమసింహారెడ్డి, ఇంజనీర్ భాస్కర్ ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు పూజలకు హాజరు కావాలని మున్సిపల్ కార్యాలయం నుంచి కౌన్సిలర్లు, ఎక్స్ అఫిషియో సభ్యులు, కోఆప్షన్ సభ్యులకు సర్క్యులర్ పంపించారు.

రాజీవ్‌గాంధీ క్విజ్ పోటీల్లో పాల్గొనండి

ఆత్మకూర్: ఎన్ఎస్‌యూఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జూలై 2న నిర్వహించనున్న రాజీవ్‌గాంధీ యూత్ క్విజ్ పోటీల్లో విద్యార్థులు పాల్గొనాలని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు నలబోతుల రోహిత్ కోరారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో క్విజ్ పోటీల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేయించారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు తులసీరాజ్‌యాదవ్, మహమ్మద్ జుబేర్, బాసీత్‌ఖాన్, చరణ్‌రాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

అమరచింత: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించి, మన ఊరు–మనబడి ద్వారా మంజూరైన నిధులతో తరగతి గదులను త్వరితంగా పూర్తి చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహకార్యదర్శి రాఘవ అన్నారు. మండల పరిధిలోని నాగల్‌కడ్మూర్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను మంగళవారం సందర్శించారు. ఈమేరకు ప్రైమరీ, ఉన్నత పాఠశాలలు ఒకే ఆవరణంలో నిర్వహించడం ద్వారా గదుల కొరతతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రమేష్, సునీల్, అనీల్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

వనపర్తి: తరాలుగా సాగుచేస్తున్న అటవీ భూములపై హక్కు కల్పించటంతో పాటు రైతుబంధు అందిస్తున్న విషయంపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం మండలంలోని పెద్దగూడెం తండా పోడు రైతులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఇప్పటికే ఏఈఓలతో ఉన్న అర్హుల జాబితా ప్రకారం.. రైతుబంధు కోసం పోడు రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఆదేశించడంతో గిరిజన రైతులు ఆనందం వ్యక్తం చేశారు. కాగా జాబితాలో పేర్లు వచ్చిన రైతులు ఆనందంలో ఉండగా.. పేర్లురాని వారు నిర్వేదంలో తమకు హక్కు కల్పించాలని కలెక్టర్‌ను వేడుకున్నట్లు తెలిసింది.

గొర్రెల వెంట జనావాసంలోకి జింకపిల్ల

గోపాల్‌పేట: నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండలంలోని సింగాయపల్లి సమీపంలోని అడవుల్లో నుంచి గొర్రెల వెంట జింక పిల్ల జనావాసంలోకి రాగా మంగళవారం కోడేరు మండల ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కిరణ్ జింక పిల్లను గోపాల్‌పేట వెటర్నరీ ఆస్పత్రికి తీసుకొచ్చారని గోపాల్‌పేట వెటర్నరీ డాక్టర్ ఉదయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆస్పత్రిలో పూర్తి చికిత్స చేసిన అనంతరం జింకపిల్ల ఆరోగ్యంగా ఉండడంతో తిరిగి గంగారం అడవుల్లో వదిలిపెట్టినట్లు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కిరణ్ తెలిపారు. ఆయనతో పాటు యానిమల్ ట్రాకర్ హన్మంతు ఉన్నారు.

